# అప్పు చేసి చూడు

బి. విద్యాసాగర్

"ఏమండీ! బియ్యం, సరుకులు తీసుకురావాలి!" అంది సరళ నెలాఖరు రోజుల్లో

నెలాఖరు రోజుల్లో తెమ్మంటే యెలా! నా చేతిలో డబ్బులేదు. రెండు రూపాయలు వున్నాయి. ఇంకా పదిరోజులు గడవాలి జీతం రావాలంటేఅన్నాడు రామారావు.

అయితే యేమిటి చేయడం! మీ ఆఫీసులో యెవరి దగ్గరయిన అప్పు తీసుకోండి!

బాగుంది! నువ్వు చెప్పేది! అంటే నాలాంటివాళ్ళే! నెలాఖరిరోజుల్లో యెవరిదగ్గరవుంటుంది! యన్. జి.వో ల దగ్గర మొదటిరెండువారాలు కాస్త డబ్బు కనిపిస్తుంది. ఆ తర్వాత కొంతమంది నయాపైసాలతో కాలక్షేపం చేస్తారు.

ఎలా గడుస్తుంది!

ఏముంది! బస్సుపాసువుంటుంది. హోటల్లో కాతావుంటుంది. డబ్బుతో పెద్దఅవసరం వుండదు. యన్. జి. వోలకు యెవరోఅన్నట్లు మొదట్లో మొదటివారం సువర్ణ వారం (అంటే జీతనులు వచ్చాయికనుక) రెండవవారము రజతవారం. చివరివారం కాపర్ విక్, (అంటేపూర్వం రాగికానీ, దమ్మిడీలు వుండేవి కదూ, అందువలన "అన్నాడు నవ్వుతూ.

ఇప్పుడు యెలాగండీ!

పోనీ పక్కవాళ్ళు యెవరిదగ్గరయినా అప్పుతీసుకుంటావా, నీకు కావలసిన సరుకులు.

బాగుంది! అన్నిటికీ అప్పుకు వెళ్తే బాగుండదు. మీరే యెలాగయినా, అప్పుపుట్టించండి.

సరే, తప్పుతుందా! తలతాకట్టు పెట్టయినా అప్పు తీసుకుంటాను. మా ఆఫీసులో అందరినీ అయ్యా! ధర్మం! బాబూ, ధర్మం! అంటూ అడుగుతాను. అన్నాడు నవ్వుతూ

మీకుఅంతా నవ్వుగానేవుంటుంది. నేను దిగులుపడి చస్తుంటే! అంది సరళ కోపంగా.

నాకుమాత్రం దిగులులేదనుకుంటున్నావా! పైకి అలా వున్నాను కానీ, ఈనెల బంధువులు రావడంతో బాగా ఖర్చుఅయింది. సరే, యీవేళే మా ఆఫీసులోనూ, యింకా యితర స్నేహితులను అడుగుతాను.

ఎలా గయినా సాయంత్రానికల్లా అప్పు పుట్టించండి.

పిల్లలు పుట్టినంత తేలకగా అప్పు పుట్టదుకదా.

తల తాకట్టు పెడతానన్నారు కదా! మీ బట్టతల యెవరుతాకట్టు పెట్టుకుంటారు. అంది సరళ నవ్వుతూ,

సరే, నాకు ఆఫీసుకు టైము అవుతుంది అన్నంవడ్డించు. అన్నాడు రామారావు.

రామారావు భోజనముచేసి, బస్సులో ఆఫీసుకు చేరుకున్నాడు. ఆఫీసుకు వెళ్ళగానే, తోటి గుమాస్తాలనందరినీ అప్పు అడిగాడు.

నెలాఖరురోజులో యెవరిదగ్గర వుంటుంది. బాయీ! డబ్బు! మొదటి వారం అయితే, యెవరిదగ్గరఅయినా అప్పుదొరుకుతుంది. అన్నాడు, వొకడు.

ఈనెల బంధువులు వచ్చి తిష్ట వేశారు. లేకపోతే, నెలాఖరు రోజుల్లో, అప్పుకోసం బయలుదేరవలసిన అవసరం వుండేదికాదు. అన్నాడు రామారావు,

మన ఫ్రెండ్స్ అందరినీ అడిగి చూడు. నీ అదృష్టం బాగుంటె అప్పుదొరకవచ్చును. అయినా వంద రూపాయిలు కావాలంటె యెవరు యిస్తారు. పాతిక యాభై అయితే దొరకవచ్చును. అన్నాడు వొక మిత్రుడు.

కనీసం యాభై అయినావుంటే యెలాగోసర్దుబాటు చేసుకుంటాను

[తరువాయి 24వ పుటలో]

## అప్పు చేసిచూడు

[9 వ పుట తరువాయి]

అదికూడా కష్టమే అందరికీ సంసారాలు వున్నాయికదా! ఎవరయినా బ్రహ్మచారినిఅడిగి చూడు.

చారులు జీవితంలో కొంతడబ్బు యింటికి పంపిస్తారు. వాళ్ళదగ్గ గకూడా వుండదు అన్నాడు, రామారావు.

ఈ సంభాషణ వెంకయ్య బంట్రోతు విన్నాడు. అతను వెంటనే.

అప్పుకావాలంటే నన్నడిగితే తెచ్చిపెడతాను కదండీ' మీకు యెంతకావాలి. అన్నాడు ఆపద్బాంధవుడిలాగా

వందరూపాయలు కావాలి

అలాగే తెచ్చిపెడతాను. వందరూపాయలకి ప్రోనోటు వ్రాసి యివ్వండి. రేపు ఫస్టుతారీకు జీతాలు రాగానే ఆయనవచ్చి వసూలు చేసుకుంటాడు.

అలాగేఅని గబగబా ప్రోనోటు వ్రాసిచ్చాడు. లాటరీలో లక్ష రూపాయలు బహుమతి గెలుచుకున్నవాడిలా ఆనందించాడు.

వెంకయ్య ఆ ప్రోనోటును పుచ్చుకుని నాలుగురోజులు గైరుహాజరయినాడు. రామారావు మర్నాడు. అతను ఆఫీసుకు రాకపోతే, వెంకయ్య అడబ్బుతనక్రింద ఖర్చుపెట్టుకుని వుంటాడనివూహించాడు. వెంటనే ఆఫీసులో నలుగురిని అడిగి యాభై రూపాయలు అప్పుతీసుకుని తన అవసరం గడుపుకున్నాడు.

వెంకయ్య అయిదురోజులతర్వాత దర్శనం యిచ్చాడు. రామారావు ఆదుర్దాగా యేమయిందని అడిగితే అయ్యా! క్షమించండి ప్రోనోటుతో వందరూయలు అప్పు తీసుకున్నాను. కానీ నాకు అర్జంటు ఖర్చులు వుండీ వాడుకున్నాను. జీతాలు రాగానే యిస్తాను అన్నాడు.

నీ దగ్గరనుంచి యిక వసూలు అయినట్లే, అన్నాడు విసుగ్గా. ★

---

### NOTICE

**IN THE COURT OF THE III ASSISTANT JUDGE CITY CIVIL COURT HYDERABAD**

**E. P. 22 of 1972**

**in**

**O. S. No 15/1 of 1951**

Between:

Raja Ram Sastry ...Decree Holder

And

Bahal Singh died per L.Rs. Sons, (1) Balawant Singh (2) Charan Singh ...Judgement-Debtors

Whereas, the publication of Sale of House No. 5-1-300, Gowliguda, Sikh Galli, Hyderabad, belonging to the Judgment - Debtors, has been ordered by the Hon'ble Third Asst. Judge, City Civil Court, Hyderabad, on 3-8-1972 fixing the upset price at Rs. 8,000/- (Rupees Eight thousand only). Therefore the general public are hereby informed and notified that the sale will be held by Public auction at the Court premises on 18—9—1972 at 11 O'clock in the forenoon.

The schedule of property to be sold:

One House M.C.H.No. 5-1-300, Sikh Galli, Gowliguda, Hyderabad (with out any encumbrance).

Boundaries:

East: Public Road.

West: Open land.

North: House No. 5—1—229

South: Land and Firewood shop M. C. H. No. 5—1—301.

By Order

C. Ramkishna Rao

Advocate for D,H.

జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి
**ఉజ్జీవన**
(మానవాభ్యుదయ పరమైన)
మాసపత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిపత్రిక ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79 మెహిదీపట్నం
హైదరాబాదు-28